నిష్పక్షపాతమైన వార్తల నిజదర్పణం
20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


మంగళవారం 14-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 243 రూ॥ 6.00




# బీజేపీలో “బడా బాబులకే” సీట్లు!

## పలుకుబడితో “ఎమ్మెల్సీ టిక్కెట్లు!?

## గ్రాడ్యుయేట్ “ఎమెల్సీ”కి అర్థం మారుస్తున్నారు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- తన కంపెనీలలో పని చేసే ఉద్యోగులకే వేజ్ బోర్డు అమలు చేయని వాళ్లు నిరుద్యోగులకు న్యాయం చేస్తారా?
- అంజిరెడ్డికి వున్న కంపెనీలలో ఉద్యోగుల “కార్మిక చట్టాలన్నీ” అమలౌతున్నాయా?
- తన ఉద్యోగులకే అందుబాటులో వుండలేని “అంజిరెడ్డి” సగటు నిరుద్యోగికి అప్పాయింట్‌మెంట్ ఇస్తాడా?
- అసలు నిరుద్యోగులను తన గుమ్మంలోకి రానిస్తాడా?
- యువత భవిష్యత్తు కోసం ఆలోచిస్తారా?
- ఎమ్మెల్సీ ఎన్నికల టిక్కెట్ల కేటాయింపుపై బీజేపీలో అసంతృప్తి.
- టిక్కెట్ల పంపకాలపై మండి పడుతున్న బీజేపీ శ్రేణులు.

- పిల్లికి బిచ్చం పెట్టని వాళ్లు పెద్దల సభకు?
- పది మంది కార్యకర్తల పేరు తెలియని వాళ్లకు పెద్ద పీటలు!
- కార్పొరేట్ వ్యక్తులకు టిక్కెట్లు ఇస్తే జనం గోడు వింటారా?
- నిరుద్యోగుల సమస్యలు పట్టించుకుంటారా?
- నిరుద్యోగుల కోసం రోడ్డెక్కి పోరాటం చేస్తారా?
- కార్మికుల పక్షాన పోరాటం చేస్తారా?
- ఉద్యోగుల హక్కులను పరిరక్షిస్తారా?
- కార్పొరేట్ వ్యక్తులు ఎమ్మెల్సీలైతే పదవులు అలంకారమౌతాయి.
- పదవులు అడ్డం పెట్టుకుని మరింత అర్థికంగా బలవంతులయ్యేందుకు దోహదమౌతాయి.
- విద్యార్థి దశ నుంచి ఎదిగిన నాయకులకిస్తే జనం కోసం పని చేస్తారు.
- నిరుద్యోగ సమస్యలు తెలిసిన వారికిస్తే పోరాటం చేస్తారు.
- యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం కొట్లాడతారు.
- నిరుద్యోగుల పక్షాన నిలబడి గొంతెత్తుతారా
- ప్రభుత్వాలకు ఊపిరి సలపకుండా చేస్తారు
- నిత్యం జనంలో ఉంటారు
- పైగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారు.
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారు
- బీజేపీకి బలమైన పునాదులేస్తారు
- నిత్యం నిరుద్యోగుల పక్షాన నిలబడి ఉద్యమాలు సాగిస్తారు
- నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు అన్వేషిస్తారు
- కార్పొరేట్ వ్యక్తులు ఎమ్మెల్సీలైతే ప్రజలకు అందుబాటులో వుంటారా?
- పదవుల కోసం పార్టీల పంచన చేరేవాళ్లు, ప్రజలకు చేరువౌతారా?
- నాలుగు ఉమ్మడి జిల్లాల నిరుద్యోగుల పక్షాన నిత్యం పోరాటం సాగిస్తారా?
- పార్టీ పునరాలోచించుకోవాలని బిజేపి నాయకుల విజ్ఞప్తి
- పార్టీలో పోరాట యోధులు అన్ని జిల్లాల ప్రజలకు సుపరిచితులే
- పదవుల కోసమే రాజకీయాలు చేసేవారు ఎప్పటికైనా అపరిచితులే
- జనానికి ఎప్పుడూ కనిపించని అవకాశవాదులే

హైదరాబాద్,నేటిధాత్రి:

రాను రాను సంప్రదాయ పార్టీలకు మేమేం తీసిపోము అన్నట్లు బిజేపి కూడా నిరూపిస్తోంది. తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల పేర్లు ప్రకటనలో ఇలాంటి దోరణే కనిపిస్తోందని స్వయంగా ఆ పార్టీకి చెందిన నేతలే అంటున్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికే టిక్కెట్లు అన్న నినాదం ఆది నుంచి వుంది. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తూ వచ్చింది. పార్టీ జెండాలు మోసిన వారికి ప్రాధాన్యత వుంటుంది. అంతే కాకుండా ఆర్‌ఎస్‌ఎస్ మూలాలున్న వారికి వుండే ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. అలాంటి వారికి సీట్లు కేటాయింపుపై ఆర్‌ఎస్‌ఎస్ చెప్పిందంటే పార్టీ పాటించేది. ఇలా అటు పార్టీకోసం, దేశం కోసం, దర్మం కోసం, ఆర్‌ఎస్‌ఎస్ భావజాల వ్యాప్తి కోసం పనిచేసే వారికి టిక్కెట్లు దక్కుతాయన్న నమ్మకం బలంగా వుండేది. రాను రాను బిజేపి కూడా కేవలం అదికార దాహం కోసమే పనిచేసే పరిస్థితులు సృష్టించుకుంటోంది. అందుకే ఆ పార్టీ కూడ పార్టీకోసం పనిచేసిన వారితోపాటు, గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకోవడం మొదలు పెట్టింది. బైటి పార్టీల నుంచి కూడా పార్టీలోకి నాయకులను ఆహ్వానిస్తోంది. ఇంతకు ముందు ఏ వాదంతో అంటకాగినా సరే, బిజేపిలో చేరేందుకు సుముఖంగా వుంటే చాలు పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇలా పార్టీ వ్యాప్తి కోసం బిజేపి పెద్దలు అనుసరిస్తున్న విధానాలను రాష్ట్ర స్థాయిలో నాయకులు కూడా వాడుకుంటున్నారు. ఎన్నికల సమయంలో వారి పంతం నెగ్గించుకుంటున్నారు. వాళ్లు ఎవరికి టిక్కెట్లు ఇవ్వాలో ముందే నిర్ణయం తీసుకుంటున్నారు. వాళ్లకే టిక్కెట్లు ఇప్పిస్తున్నారంటూ బిజేపిలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అందుకు ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ టిక్కెట్లే సాక్ష్యం అంటున్నారు. ముఖ్యంగా నాలుగు ఉత్తర తెలంగాణ జిల్లాకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలో పార్టీ సరైన నిర్ణయం తీసుకోలేదని సీనియన్ నాయకులు కూడా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ కోసం కరీంనగర్, మెదక్, నిజాబాబాద్, ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాల నుంచి గత ముప్పై, నలభై ఏళ్ల నుంచి కష్టపడుతున్న వారు వున్నారు. పార్టీ కోసం తెగించి పోరాటాలు చేసిన వారున్నారు. ప్రాణాలను లెక్క చేయకుండా ఒక దశలో పార్టీ కోసం ప్రాణం పెట్టిన నాయకులున్నారు. వాళ్లేమీ ఆషామాషీ నాయకులు కాదు. ఎంతో మందికి స్పూర్తి నింపిన నాయకులు. ఎంతో మంది యువత బిజేపి భావజాలానికి ఆకర్షితులు కావడానికి కారకులు. అంతగా పార్టీపై ముద్ర వేసిన నాయకులున్నారు. ఈ రోజు పార్టీ ఇంత బలంగా వుందంటే అలాంటి నాయకులే కారణం. బిజేపి పార్టీకి ఎన్నికల్లో ఎన్ని ఎదురుదెబ్బలు ఎదురైనా సరే పడిన ప్రతీసారి నిలబెడుతూ, ప్రజల్లో బిజేపి వ్యాప్తికోసం నిరంతరం పని చేసిన వాళ్లున్నారు. వాళ్లను కాదని పారిశ్రామిక వేత్త అయిన అంజిరెడ్డికి టికెట్ కేటాయించడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోవడం లేదు. అసలు ఆయన ఎవరో కనీసం మెదక్ జిల్లా ప్రజలకే పూర్తిగా అవగాహన లేదని అంటున్నారు. ఆయన పారిశ్రామిక వేత్తగా కేవలం కొంత ప్రాంతానికి మాత్రమే సుపరిచితమంటున్నారు. మితగా మూడు జిల్లాల పట్టభద్రులైన బిజేపి శ్రేణులకు ఆయన తెలియదని అంటున్నారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వడం వల్ల ఆయన పార్టీ శ్రేణులను కూడా కలుపుకుంటాడన్న నమ్మకం లేదని చెబుతున్నారు. బడాబాబులకే బిజేపిలో టిక్కెట్లు అని పార్టీ నిరూపించిందని నాయకులు అసంతృప్తికి లోనౌతున్నారు. పలుకుబడి వున్న వాళ్లుకే టిక్కెట్లు ఇస్తామని పార్టీ సంకేతాలు తెలిపినట్లైందని, సామాన్య కార్యకర్తలకు కష్టకాలమే అంటున్నారు. పిల్లికి బిచ్చం పెట్టన వ్యక్తి అంజిరెడ్డి అంటూ పార్టీ నాయకులే దుమ్మెత్తిపోస్తున్నారు. కనీసం ప్రతి జిల్లాలో పది మంది నాయకులు, కార్యకర్తల పేరు తెలియని అంజిరెడ్డికి టికెట్ ఎలా ఇ స్తారని ప్రశ్నిస్తున్నారు. దాంతో పెద్దఎత్తున బిజేపి శ్రేణులు అసంతృప్తికి లోనౌతున్నారు. ఈ ఒక్కటే కాదు, ఎమ్మెల్సీ ఎన్నికల టిక్కెట్ల పంపిణీ వ్యవహారం మొత్తాన్ని తప్పు పడుతున్నారు. మండిపడుతున్నారు. అంజిరెడ్డికి గ్రాడ్యుయేట్ స్థానానికి టిక్కెట్ కేటాయించి దాని అర్థమే మార్చేశారని వాపోతున్నారు. కార్పోరేట్ శక్తులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కేటాయిస్తే, ప్రజలు బిజేపి మీద ప్రేమతో గెలిపిస్తే ఆ వ్యక్తి ప్రజల్లో వుంటాడా? జనం గోడు వింటాడా? ఆయన వృత్తి పారిశ్రామిక వేత్త. ఆయన ప్రవృత్తి రాజకీయంగా ఎంచుకొని, ప్రజా ప్రతినిధి అయితే ప్రజలకు చేరవ కావడం కష్టం. ఆయన ఎంత సేపు తన వ్యాపార లావాదేవీలు, వ్యాపార సాంమ్రాజ్య విస్తృత్తి, పారిశ్రామికంగా మరో ఎత్తు ఎలా ఎదగాలి అన్నదానిపై వున్న ద్యాస ప్రజల మీద వుండదు. ఆ పదవి అడ్డం పెట్టుకొని బ్యాంకులను నమ్మించి, మరిన్ని అప్పులు తెచ్చుకొని మరిన్ని పరిశ్రమల ఏర్పాటు కోసం ఆలోచన చేస్తారు. అంతే కాని పేదల పక్షాన నిలిచేంత సమయం అంజిరెడ్డికి వుండదని సాక్ష్యాత్తు బిజేపి నాయకులే గుసగుసలాడుతున్నారు. అసలు పారిశ్రామిక వేత్తలు నిరుద్యోగుల, ఉద్యోగుల కోరికలు మన్నిస్తారా? వారి కోసం నిలబడతారా? వారికి అండగా వుంటారా?వారి కోసం రోడ్డెక్కుతారా? ప్రభుత్వాలతో పోరాటం చేస్తారా? పారిశ్రామిక వేత్తలకు నిత్యం పాలకులతోనే పని. వారి ఆశీస్సులతోనే వారి వ్యాపారాలు సాగేది. ఏ పార్టీ అధికారంలో వుండే ఆ పార్టీకి గొడుగు పట్టడం మాత్రమే పారిశ్రామిక వేత్తలకు తెలుసు. కాకపోతే జాతీయ స్థాయిలో బిజేపి అప్రతిహాతంగా గెలుస్తూ వస్తోంది. వ్యాపారపరమైన అన్ని సౌకర్యాలు అనుమతుల కోసం బిజేపి పెద్దల ఆశీస్సుల కోసం పార్టీలో పనిచేసే వాళ్లు కొంత మంది వున్నారు. అందులో అంజిరెడ్డి ఒకరు అని అంటున్నారు. అసలు పారిశ్రామిక వేత్తలుగా వెలుగొందుతున్న వారు తమ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకే సరైన వేతానాలు అందించరు. వేజ్‌బోర్డ్ అమలు సరిగ్గా అమలు చేయరు. అనేక వివాదాలు ఎదుర్కొంటారు. అలాంటి వారు ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రయత్నం చేస్తారా? వారి హక్కులను కాపాడుతారా? అంజిరెడ్డికి వున్న కంపనీలలో ఉద్యోగులందరికీ కార్మిక చట్టాలను అమలు చేస్తున్నారా? వారికి న్యాయంగా అందాల్సిన వేతనాలు అందిస్తున్నారా? అన్న ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. తమ ఉద్యోగుల సమస్యలే వినేందుకు సమయం లేని, తీరిక లేని, ఒక రకంగా ఇష్టం వుండని అంజిరెడ్డి సగటు నిరుద్యోగి సమస్యలు వింటాడా? పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాడా? కనీసం సమయం కేటాయిస్తాడా? నిరుద్యోగులకు అప్పాయింట్ మెంటు కల్పిస్తాడా? పార్టీ కోసం నాలుగు జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తాడా? కనీసం తన గుమ్మం దాకా నిరుద్యోగులను రానిస్తాడా? అని కూడా అంటున్నారు. కార్పోరేట్ శక్తులు ప్రజా ప్రతినిధులైతే పదవులు వారికి అలంకారమౌతాయే గాని, ప్రజలకు ఒరిగేదేమీ వుండదు. వారికి సమస్యలకు పరిష్కారమే దొరకదు. పదవులు అడ్డం పెట్టుకొని మరింత ఆర్థికంగా బలవంతులయ్యేందుకు పదవులు ఉపయోగపడతాయే గాని, ఆ పదవి పొందిన నాయకుడితో ప్రజలకు జరిగే న్యాయం ఏమీ వుండదు. సహజంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు విద్యార్థి దశ నుంచి అటు విద్యారంగ సమస్యలు, ఇటు నిరుద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన వున్న విద్యార్థి నాయకులుగా పనిచేసిన అనుభవం వున్న నాయకులై వుండాలి. అలాంటి వారిని మాత్రమే పార్టీలు ఎంపిక చేయాలి. అప్పుడే వారు జనంలోకి వెళ్లగలరు. విస్తృతంగా ప్రచారం చేయగలరు. గెలిచిన తర్వాత నిరుద్యోగుల తరుపున నిరంతరం పోరాటం చేస్తారు. యువత, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేస్తారు. విద్యార్థి, యువజన, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై సదస్సులు ఏర్పాటు చేస్తారు. వారిని చైతన్యం చేస్తారు. ప్రభుత్వాలతో కొట్లాడతారు. వారికి అవసరమైన ఉపాది మార్గాలను కూడా ఆ ఎమ్మెల్సీలు అన్వేశిస్తారు. మండలిలో అవకాశం వచ్చిన ప్రతీసారి యువత, నిరుద్యోగుల పక్షాన చర్చలు లేవనెత్తుతారు. ప్రభుత్వాలను నిలదీస్తారు. ప్రభుత్వాలు మొండి వైఖరి అనుసరిస్తే ప్రజా క్షేత్రంలో నిరుద్యోగుల పక్షాన గొంతెత్తుతారు. పాలకులకు ఊపిరి సలపకుండా ఉక్కిరి బిక్కిరిచేస్తారు. అదేపారిశ్రామిక వేత్తలకు పట్టభద్రుల ఎన్నికల సమయంల నిరుద్యోగులను వంచించే నాలుగు మాటలు చెప్పి , గెలిస్తే నిరుద్యోగులకు ముఖం చాటేస్తారు? ఓడితే పార్టీని కూడా పట్టించుకోరు. అందువల్ల ఇప్పటికైనా మార్చుకునే అవకాశం వుంది. బిజేపికి మంచి అవకాశం వుంది. యువత బిజేపి వైపు నిలిచేందుకు ఇష్టపడుతున్నారు. అంజిరెడ్డిని మార్చితే గెలిపించేందుకు సిద్దంగా వున్నామంటున్నారు. పార్టీ అంజిరెడ్డి విషయంలో పునపరిశీలన చేయాలని కోరుతున్నారు.



# నేటిధాత్రి

TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం




మంగళవారం 14-01-2025 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 243 రూ॥ 6.00







నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



మంగళవారం 14-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 243 రూ॥ 6.00




# హైడ్రా

# కార్యకలాపాలు ముమ్మరం



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- అక్రమ ఆక్రమణలపై చర్యలు
- ఫుల్ ట్యాంకు, బఫర్ జోన్లలో నిర్మాణాల కూల్చివేతలు
- కొన్ని ప్రాంతాల్లో కోర్టు వివాదాలతో అడ్డంకులు
- ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో ఆక్రమణలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు
- మూడు రకాల వ్యూహాలతో ముందుకెళుతున్న హైడ్రా
- హైడ్రా చర్యలతో చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ, వరదకాల్వల పునరుద్ధరణ
- పబ్లిక్ పార్కులు, రోడ్లపై నిర్మాణాల తొలగింపు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైడ్రా తన కార్యకలాపాలను మళ్లీ ముమ్మరం చేసింది. సంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ చెరువులో అక్రమంగా నిర్మించిన విల్లాలను నేలమట్టం చేయడం తాజా పరిణామం. ఇక్కడ మొత్తం 13 విల్లాలుండగా, వీటిల్లో రెండు విల్లాలను కోర్టు వివాదం నేపథ్యంలో విడిచిపెట్టి మిగిలిన వాటిని కూల్చివేశారు. పెద్ద చెరువులోని ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్‌లలో మున్సిపాలిటీ, ఇరిగేషన్ నోటీసులను పట్టించుకోకుండా విల్లాలను నిర్మిస్తుండటంతో హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేయడమే కాకుండా ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలించి, అ క్రమంగా నిర్మిస్తున్న విల్లాలను కూల్చివేయాలని ఆదేశించడంతో, అధికార్లు పనిపూర్తిచేశారు. ఇక్కడ ఒక్కొక్క విల్లా 400 చదరపు గ జాల్లో నిర్మాణ మయ్యాయి. గత ఏడాది జులైకి ముందు అనుమతులు పొందిన రెసిడెన్షియల్ నిర్మాణాలను కూల్చివేయబోమని హైడ్రా అంతకుముందు ప్రకటించింది. అయితే వీటి నిర్మాణాలు ఎప్పుడు చేపట్టింది వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మాత్రమే తగిన నిర్ణయం తీసుకుంటుంది. ఇదే సమయంలో వాణిజ్య నిర్మాణాలు ఎప్పుడు నిర్మించినా, అవి ఫుల్ ట్యాంక్ లెవె ల్ ప్రాంతంలో లేదా సమీపంలో వుంటే కూల్చివేయడం తథ్యమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నగరంలోని చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్) సరిహద్దులను మార్కింగ్ చేసే ప్రక్రియను కొనసాగిస్తోంది.

గత సెప్టెంబర్ 22న కూకట్‌పల్లిలోని నల్లచెరువు, కిష్టారెడ్డిపేట, సంగారెడ్డి జిల్లాకు చెందిన అ మీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్‌గూడలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టింది. సెప్టెంబర్ 23న మాదాపూర్ ప్రాంతానికి చెందిన కావూరిహిల్స్‌లోని స్పోర్ట్స్ అకాడమీ భవ నాలపై కూడా హైడ్రా చర్యలు చేపట్టింది. మొదటి డ్రైవ్‌లో హైడ్రా కూకట్‌పల్లి ప్రాంతంలోని 16 భవనాలను, కిష్టారెడ్డిపేటకు చెందిన మూడు ఆర్.సి.సి. నిర్మాణాలు మరియు పటేల్‌గూడలోని 25 ఆర్.సి.సి.నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఇక స్పోర్ట్స్ అకాడమీకి చెందిన రెండువేల చదరపు గజాల స్థలంలో పార్క్ నిర్మాణంకోసం జీహెచ్‌ఎంసీకి అప్పగించింది.

హైడ్రా ఈవిధంగా అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తుండటంతో, వివిధ గృహ నిర్మాణాలకురుణాలు మంజూరు చేసే సంస్థలు జాగ్రత్త పడుతున్నాయి. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ మరియురియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ అనుమతులు మంజూరు చేసిన డాక్యుమెంట్ల పరిశీలనను క్షుణ్ణంగా చేపడుతున్నాయి. ముఖ్యంగా వివిధ బ్యాంకులకు చెందిన అధికార్లు, తమ క్షేత్రస్థాయి సిబ్బందికి, రుణాలు మంజూరు చేసిన గృహాల నిర్మాణాల తనిఖీలపై నిక్కచ్చి ఆదేశాలిస్తున్నాయి. ముఖ్యంగా నీటి తావులకు సమీపంలో నిర్మించే గృహాల నిర్మాణం అనుమతుల ప్రకారమే ఏవిధమై ఉల్లంఘనలకు పాల్పడకుండా జరుగుతున్నదీ లేనిదీ ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారం సేకరించాలని వారు తమ ఆదేశాల్లో స్పష్టం చేశారు. అయితే ఇప్పటికీ ఈ గృహ రుణాలపై స్పష్టమైన మార్గదర్శకాలేవీ లేనట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో హైడ్రా కూల్చివేతలకు గురైన ఇళ్లకు సంబంధించి తిరిగి రాబట్టుకోవాల్సిన మిగిలిన రుణమొత్తాల విషయంలో బ్యాంకులు ప్రస్తు తం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో చెరువులకు సమీపంలో నిర్మాణాలకు హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీలు అనుమతులను తాత్కాలికంగా నిలుపుచేశాయి. నగరంలోని 400చె రువుల సమీపంలో నిర్మాణలు చేపట్టడానికి అవసరమైన నియమ నిబంధనల్లో స్పష్టత లోపించడమే ఈ నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. సంబంధిత అధికార్లు ఈ నిబంధనల విషయంలో తుది నోటిఫికేషన్ జారీచేసేవరకు ఈ తాత్కాలిక నిలిపివేత కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అనుమతుల తాత్కాలిక నిలిపివేత నేపథ్యంలో హైడ్రా గత నవంబర్‌లో ఫిల్మ్‌నగర్ ప్రధాన రహ దారిపై వున్న అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. స్థానికులనుంచి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సంస్థ ఈ చర్యలు తీసుకుంది. ఇదే సమయంలో ఆక్రమణలకు సంబంధించి అందిన ఫిర్యాదుల మేరకు చెరువులు, ఫీడర్ కెనాల్స్ ఒడ్డున వున్న వ్యర్థాల దిబ్బలు, ఏవిధమైన పరిశీలన లేకుండా చేపడుతున్న నిర్మాణాల తనిఖీలు చేపట్టింది. ఇదే సమయంలో రోడ్డుపై చేపట్టిన అ క్రమ నిర్మాణాలను కూల్చివేసిన వెంటనే రెండు మూడు రోజుల్లోగా ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మా ణం పూర్తిచేయాలని హైడ్రా, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ శాఖను కోరింది. ఇక వాణిజ్య కట్టడాల విషయానికి వస్తే అక్రమమని తేలినప్పుడు తక్షణమే కూల్చివేస్తామని హైడ్రా హెచ్చరించింది. కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువుకు 17మీటర్ల వెడల్పున వరదకాల్వ నిర్మాణం పూర్తి చేయకుండా రెసిడెన్షియల్ ప్రాజెక్టును కొనసాగిస్తున్న వాసవి గ్రూప్‌కు హైడ్రా హెచ్చరికలు జారీచేసింది. ఈ కాల్వ లేకపోవడం వల్ల సఫ్దర్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లోని మురికివాడల్లో వర్షాకాలంలో పెద్దఎత్తున నీరు నిల్వ వుంటోంది. దీనివల్ల ఆ ప్రాంతంలో నివసించే పేదలు నానాఇ బ్బందులు పడాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో వచ్చే వర్షాకాలం సీజన్ ప్రారంభమయ్యేలోగా ఈ వరదకాల్వ నిర్మాణాన్ని పూర్తిచేయాలని హైడ్రా, వాసవి గ్రూప్‌ను కోరింది.

ఔటర్‌రింగ్ రోడ్డు పరిధిలో అక్రమ నిర్మాణాలపై నవంబర్‌కు ముందు విపరీతమైన ఫిర్యాదులు అందడంతో హైడ్రా రంగంలోకి దిగింది. రోడ్లు, పార్కులు, నీటి కాల్వలు వంటి ప్రాంతాలను యదేచ్ఛగా ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాల కారణంగా సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో స్థానికులనుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ ఓఆర్‌ఆర్ పరిధిలో 27 మున్సిపాలిటీలు, 33 గ్రామ పంచాయతీలు, జీహెచ్‌ఎంసీకి చెందిన కొన్ని ప్రాంతాలున్నాయి. ఇవన్నీ అక్రమ నిర్మాణా లకు హాట్‌స్పాట్‌గా మారడం సమస్యలకు ప్రధాన కారణం. ఇప్పుడు హైడ్రాకు అందుతున్న ఫి ర్యాదులు నగర విస్తరణ వేగంగా జరుగుతున్న ప్రాంతాలకు సంబంధించినవే కావడం గమనా ర్హం. అయితే వీటికి సంబంధించి చర్యలు తీసుకోవడానికి హైడ్రా ముందడుగు వేయడానికి వివిధ సమస్యలు అడ్డంకిగా మారాయి. మొదటగా చాలా భూములకు న్యాయపరమైన వివాదాలుండటంతో హైడ్రాకు చెందిన లీగల్ టీమ్‌లు వీటిని చట్టపరిధిలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నా యి. కొన్ని నిర్మాణాల విషయంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనాల్సి వస్తోంది. ముఖ్యంగా ఇక్కడనిర్మాణాలు చేపట్టినవారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు స్పష్టంగా లేకపోవడంతో, హైడ్రా మున్సిపల్, రెవెన్యూ రికార్డులను తనిఖీ చేయడం ద్వారా తగిన నిర్ణయం తీసుకొని ముందుకెళుతోంది. మరికొన్ని నిర్మాణాలు, ఆక్రమణలపై చర్యలు తీసుకోవడానికి హైడ్రాకు, మున్సిపల్, లీగల్, రెవె న్యూ శాఖల మద్దతు అవసరమవుతోంది.

ఈ నేపథ్యంలో ఒకపక్క లీగల్ సమస్యలున్న భూములపై చట్టపరంగా చర్యలు కొనసాగిస్తూనే, తక్కువ లీగల్ సమస్యలున్న ప్రాంతాలపై దృష్టిపెట్టింది. ఈ ప్రాంతాల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేసి, కూల్చివేతలకు ముందుకెళ్ళనుంది. ప్రస్తుతం ఇదే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే 60కి పైగా పెండింగ్‌లో వున్న ముఖ్యమైన ఫిర్యాదులను పరిష్కరించడం, స్థానిక మరియు జీహెచ్‌ఎంసీ అధికార్ల సమన్వయంతో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం, ఇక ముందు ఆక్రమణలు జరగకుండా ప్రజలను చైతన్యం చేయడం అనే మూడు అంశాలకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోంది.

ప్రస్తుతం హైడ్రా తీసుకుంటున్న చర్యలకు మిశ్రమ స్పందన వస్తోంది. ముఖ్యంగా పార్కులు వంటి పబ్లిక్ ప్రదేశాల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రజలనుంచి పూర్తి మద్దతు లభిస్తుండగా, కొన్ని ప్రాంతాల్లో చేపట్టే కూల్చివేతల వల్ల నిరాశ్రయులమవుతున్నామన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రస్తుతం హైడ్రా చేపడుతున్న చర్యల వల్ల వరద ప్రభావిత ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటం,పబ్లిక్ పార్కులు, రోడ్లు పునరుద్ధరణకు నోచుకోవడం కీలక పరిణామం. అయితే నోటీసు కాలపరిమితి తక్కువగా వుంటున్నదన్న ఫిర్యాదులున్నాయి. కొన్ని సంక్లిష్ట జోన్లలో న్యాయపరమై వివాదాలు హైడ్రా చర్యలు జాప్యం కావడానికి కారణమవుతున్నాయి.

ప్రస్తుతం హైదరాబాద్ మహానగరం అన్ని వైపులా అత్యంత వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పె రుగుతున్న జనాభా అవసరాలకు అనుగు ణంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ హై డ్రా పటిష్టంగా పనిచేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. అంతేకాదు హైదరాబాద్ చుట్టుపక్కల 33 గ్రామపంచాయతీలను హైడ్రా పరిధిలోకి తీసుకువచ్చే అవకాశముంది. ఈ గ్రామాల మొత్తం జనాభా రెండు లక్షలు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి భాగంలో ఉన్న ఈ పంచాయతీల జాబితాను ఇప్పటికే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇప్పటికే తయారుచేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హైడ్రా పరిధిని ఓఆర్‌ఆర్ పరిధివరకు విస్తరించాలన్న ఉద్దేశంతో వున్న నేపథ్యంలో ఈ పరిధిలో వుండే పంచాయతీల జాబితాను సిద్ధంచేశారు. ప్రస్తుతం ఓఆర్‌ఆర్ పరిధిలో 30 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు వున్నాయి. ఇక ఇవన్నీ హైడ్రా పరిధిలోకి రాను న్నాయి. వీటితోపాటు 33 గ్రామపంచాయతీలను కూడా హైడ్రా పరిధిలోకి తీసుకురానుండటంతో ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మరింత జోరందుకుంటుందని అంచనా. ప్రస్తుతం నగరంలోని వివిధ చెరువులు, నాలాలు, బఫర్ జోన్‌లు యదేచ్ఛగా ఆక్రమణలకు గురికావడంతో వరదనీరు స్వేచ్ఛగా ప్రవహించేందుకు మార్గాలు మూసుకుపోయి ఆక్రమిత ప్రాంతాల్లో గృహాలు ముంపునకు గురికావడం, ఆయా ప్రాంతాల ప్రజలు వరదల కారణంగా నిరాశ్రయులు కావడం జరుగుతోంది. ఈవిధంగా ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తే ఈ వరద సమస్యకు ఒక పరిష్కారం లభించడమే కాదు, పర్యావరణ పరిరక్షణకూడా సాధ్యంకాగలదు. కానీ ఇటువంటి అక్రమ నిర్మాణాలను తొలగించడమే హైడ్రా ముందున్న ప్రధాన సవాలు. అక్రమ ఆక్రమణలకు గురైన పంచాయతీల్లో కచవాని సింగారం, ప్రతాప్ సింగారం, కొర్రెముల, గౌరెల్లి, చీర్యాల్, గుధుమకుంట, రాంపల్లి, కీసర, మంకల్, గౌడవల్లి, బ్రహ్మాస్‌పేట్, గొల్కొండ కలన్ వంటి పంచాయతీలు కొన్ని మాత్రమే. వరద ప్రవాహానికి అడ్డుగా పుట్టగొడుగుల మాదిరిగా కాలనీల నిర్మా ణం చేపట్టడంతో వర్షాకాలంలో ఈ ప్రాంతాలను వరదనీరు ముంచెత్తుతోంది.

ఎన్.ఆర్.ఎస్.సి. నివేదిక ప్రకారం గత 44 సంవత్సరాలుగా జంటనగరాల పరిధిలో ఎన్నో చెరువులు/సరస్సులు, కుంటలు అక్రమ కట్టడాల కార ణంగా అదృశ్యమైపోయాయి. వీటిల్లో కొన్ని చెరువులు 60శాతం మరికొన్ని 80శాతం వరకు ఆక్రమణలకు గురయ్యాయి. ఆవిధంగా అదృశ్య మైన 56 చెరువులపై హైడ్రా ప్రస్తుతం అధ్యయనం ప్రారంభించింది. గతంలో ఈ చెరువుల మొత్తం విస్తీర్ణం 40.35 చదరపు కిలోమీటర్లు! ప్రస్తుతం ఇవి కేవలం 16.9 చదరపు కిలోమీటర్లకుకుంచిచుకుపోగా మిగిలిన 24.26 చదరపు కిలోమీటర్లు ఆక్రమణలకు గురయ్యాయి. అంటే చెరువుల అసలు విస్తీర్ణంలో 60% ఆక్రమణలకు గురైందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చెరువుల ఆక్రమణల విషయంలో హైడ్రా మూడు దశలుగా తన కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మొదటిదశలో ఆక్రమణల నివారణ, రెండో దశలో ఆక్రమంగా ఆక్రమించి నిర్మించిన భవనాలకు అనుమతుల రద్దు మరియు అటువంటివారిపై కఠిన చర్యలకు ఉపక్రమించడం, ఇక మూడోదశలో ఆయా చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టడం. ఆక్రమణలను తొలగించ డం ద్వారా హైదరాబాద్ పర్యావరణాన్ని పూర్వపుస్థాయికి తీసుకురావాలన్న భగీరథ యత్నాన్ని రేవంత్ తలకెత్తుకున్న నేపథ్యంలో, ఆయన ప్రభుత్వ ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థ ఈ దిశగా తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఎన్నో అడ్డంకులు, అనివార్యతల నేపథ్యంలో సంస్థ మొక్కవో ని దీక్షతో తన విధులను నిర్వరిస్తోందనడంలో ఎంతమాత్రం సందేహంలేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY


మంగళవారం 14-01-2025 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 243 రూ॥ 6.00




## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని

7 లో

## మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల ఖర్చు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



7 లో

**ఖమ్మం, నేటిధాత్రి :**
ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు

## సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

### ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



**చిత్తూరు, నేటిధాత్రి :**
చిత్తూరు జిల్లా నారావారిపల్లెలోని సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం సందడి చేస్తోంది. గ్రామం లోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ అందమైన రంగవల్లులను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి బ్రాహ్మణి లు కలిసి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్దిన వారం దరికీ రూ.10,116 చొప్పున కానుక

7 లో



## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి




7 లో

**ఖమ్మం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం




## వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

### నామినేషన్ వేసిన సీఎం అతిషి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
దేశ రాజధాని దిల్లీలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో

7 లో

## తెలుగు ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి రైతులు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుంద న్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే

7 లో

## ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలి




6 లో

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు


**అమరావతి, నేటిధాత్రి :**
ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందడితో తెలుగు రాష్ట్రాలు పల్లెలు శోభాయమానంగా మారాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

### భోగిమంటలు వెలగించిన మంత్రి నాదెండ్ల

**గుంటూరు, నేటిధాత్రి :** తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాం తి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగిం చారు. మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు,

7 లో




## భారత్‌లో పెరుగుతున్న హెచ్ఎంపీవీ వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ

7 లో

## రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

### వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక



## వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం



- మంద జగన్నాథానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ



## ఎక్కడా సమన్వయ లోపం లేదు

- సమిష్టి నిర్ణయాలతో ముందుకు వెళుతున్నాం
- సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు తగవు
- స్పష్టం చేసిన టీటీడీ ఇవో, చైర్మన్

**తిరుమల, నేటిధాత్రి :**
తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీటీడీపై

7 లో



## బంగ్లా సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత

### భారత హైకమిషనర్‌తో బంగ్లావిదేశాంగ కార్యదర్శి భేటీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను కలిశారు. ఈ సమయంలో సరిహద్దులో ఉద్రిక్తత గురించి ఇద్దరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. నిజానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ నుండి తొలగించిన తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కనిపించింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హింసకు గురవుతున్నారు. వారిని క్రూరంగా హింసిస్తున్నారు. భారతదేశం దాని గురించి కఠినంగా ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ సరిహద్దు నుండి కూడా చొరబాట్లు ప్రారంభమయ్యాయి. ఇటీవల బీఎస్ఎఫ్ చాలా మంది స్మగ్లర్లను పట్టుకుంది. సరిహద్దు వద్ద భద్రతా ఉల్లంఘనలను నివారించడానికి, బీఎస్ఎఫ్ సరిహద్దులో ముళ్ల తీగలను ఉపయోగిస్తోంది.

7 లో

# ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిపై మూడు కేసులు నమోదు

**కరీంనగర్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పండుగపూట బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఈ కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ యాక్టు 132, 115 (2), 352,292 కింద కేసులు నమోదు అయ్యాయి. మరో ఫిర్యాదు ఆధారంగా 126 (2),115(2) పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు. మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉ ంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారని పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారన్నారు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావని.. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావన్నారు. తాము కచ్చితంగా నిలదీస్తామని..



అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని మండిపడ్డారు. పోలీసులు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఈ ప్రభుత్వం ఆయువు నాలుగు నెలలే

### జాగ్రత్తగా ఉండు.. అంటూ సీఐకి జగన్ హెచ్చరిక

**కడప, నేటిధాత్రి :**
పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌పై వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బెదిరింపులకు దిగారు. 'ఈ ప్రభుత్వం రెండు లేదా నాలుగు నెలల్లో మారిపోవచ్చు.. ఆ తర్వాత మీ కథ ఉంటుంది' అని హెచ్చరించారు. జగన్ సమీప బంధువు వైఎస్ అభిషేక్‌రెడ్డి అంత్యక్రియలు పులివెందులలో శనివారం జరిగా యి. ఈ కార్యక్రమానికి హాజరైన

7 లో

# తెలుగు ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి రైతులు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. 'పండిన పంటల రాశులతో ఇండ్లు కళకళలాడుతూ, రైతుల జీవితాల్లో సంక్రాంతి శోభ నిండుదనాన్ని సంతరించుకుంటుంది. నూతన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించింది. రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యతాంశంగా నాడు అమలు చేసిన కార్యాచరణ పదేండ్ల అనతికాలంలోనే సత్ఫలితాలు ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలు పటిష్టంగా అమలు చేశాం. తద్వారా సాధించిన వ్యవసాయ ప్రగతి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రశంసలు అందుకుంది. దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపామని తెలిపారు. కుల వృత్తులకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం సబ్బండ కులాల జీవితాల్లో సంక్రాంతి శోభను నింపింది. పదేండ్ల బీఆర్ఎస్ సర్కార్ వ్యవసాయరంగం అభివృద్ధి కోసం దాదాపు నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. రైతుల జీవితాల్లో వెలుగు నింపాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాం. ఉమ్మడి రాష్ట్రంలో దండగన్న తెలంగాణ వ్యవసాయం బీఆర్ఎస్ హయాంలో పండుగలా మారింది. రాజకీయాలకు అతీతంగా రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని నేటి ప్రభుత్వం కొనసాగించాలి.' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.

# బంగ్లా సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను కలిశారు. ఈ సమయంలో సరిహద్దులో ఉద్రిక్తత గురించి ఇద్దరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. నిజానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ నుండి తొలగించిన తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కనిపించింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హింసకు గురవుతున్నారు. వారిని క్రూరంగా హింసిస్తున్నారు. భారతదేశం దాని గురించి కఠినంగా ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ సరిహద్దు నుండి కూడా చొరబాట్లు ప్రారంభమయ్యాయి. ఇటీవల బీఎస్ఎఫ్ చాలా మంది స్మగ్లర్లను పట్టుకుంది. సరిహద్దు వద్ద భద్రతా ఉల్లంఘనలను నివారించడానికి, బీఎస్ఎఫ్ సరిహద్దులో ముళ్ల తీగలను ఉపయోగిస్తోంది. బీఎస్ఎఫ్ చాలా కాలంగా ఈ పని చేస్తోంది. దీనిపై బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. భారతదేశం ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని మరియు భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దులో ఐదు చోట్ల ముళ్ల తీగలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోందని బంగ్లాదేశ్ తెలిపింది. సరిహద్దులో భారతదేశం కంచె వేయడం అనధికారికం. ఇటువంటి కార్యకలాపాలు ద్వైపాక్షిక సంబంధాలకు హాని కలిగిస్తాయని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ అన్నారు. ఈ సమావేశానికి ముందు బంగ్లాదేశ్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించినట్లు వార్తలు వచ్చాయి. కానీ తరువాత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత గురించి చర్చించడానికి అతన్ని పిలిచారని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శిని కలిసిన తర్వాత, భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. నేను విదేశాంగ కార్యదర్శిని కలిశాను. సరిహద్దు నేరాలను రహితంగా చేయడం, నేరస్థుల కదలికలను ఆపడం, మానవ అక్రమ రవాణా సవాళ్లను ఎదుర్కోవడం వంటి అంశాలపై చర్చించాం. సరిహద్దులో ముళ్ల తీగల ఏర్పాటుకు సంబంధించి మా మధ్య పరస్పర ఒప్పందం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంలో బీఎస్ఎఫ్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. పరస్పర ఒప్పందం అమలు అవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇంతలో బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ మాట్లాడుతూ.. భారత అధికారులు ఎటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఇది ఉమ్మడి సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలను పెంచుతుంది. సరిహద్దులో శాంతి, సామరస్యాన్ని కాపాడుకునే విధంగా సరిహద్దు సమస్యను పరిష్కరించాలి. అంతకుముందు, బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) జహంగీర్ ఆలం చౌదరి మాట్లాడుతూ.. సరిహద్దు గార్డు బంగ్లాదేశ్, స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా భారతదేశం సరిహద్దులో ముళ్ల తీగల ఏర్పాటు చేసే పనిని నిలిపివేసిందని అన్నారు. బంగ్లాదేశ్‌తో ఉన్న 4156 కిలోమీటర్ల సరిహద్దులో భారతదేశం ఇప్పటికే 3271 కిలోమీటర్ల మేర కంచె వేసిందని, దాదాపు 885 కిలోమీటర్ల సరిహద్దుకు కంచె వేయలేదని ఆయన అన్నారు. ఇటీవల ఐదు రంగాలలో వివాదాలు తలెత్తాయి.

# వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు మంద జగన్నాథం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంద జగన్నాథ: పార్థివ దేహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మందా జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది. ఆయన పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు, సౌమ్యుడైన మందా జగన్నాథం.. తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం అని కేటీఆర్ కొనియాడారు. గత కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో జగన్నాథం బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతి చెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు.

# రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

**ఆసిఫాబాద్, నేటిధాత్రి :**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయని మంత్రి సీతక్క చెప్పారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

**ఖమ్మం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

**ఖమ్మం, నేటిధాత్రి :**
ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు.. ఆత్మీయ భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు..



పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముదు చోట్ల ప్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# భారత్‌లో పెరుగుతున్న హెచ్ఎంపీవీ వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్ఛేరిలో హెచ్ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

# సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

**చిత్తూరు, నేటిధాత్రి :**
చిత్తూరు జిల్లా నారావారిపల్లెలోని సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం సందడి చేస్తోంది. గ్రామం లోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ అందమైన రంగవ ల్లులను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి బ్రాహ్మణి లు కలిసి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్దిన వారందరికీ రూ.10,116 చొప్పున కానుక ఇస్తున్నట్లు తెలిపారు. అందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీలను చంద్రబాబు చూసి ఆనందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి భోగి పండుగ శుభాకాంక్షలు.' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

# ఈ ప్రభుత్వం ఆయువు నాలుగు నెలలే

**కడప, నేటిధాత్రి :**
పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌పై వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బెదిరింపులకు దిగారు. 'ఈ ప్రభుత్వం రెండు లేదా నాలుగు నెలల్లో మారిపోవచ్చు.. ఆ తర్వాత మీ కథ ఉంటుంది' అని హెచ్చరించారు. జగన్ సమీప బంధువు వైఎస్ అభిషేక్‌రెడ్డి అంత్యక్రియలు పులివెందులలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ తిరుగు ప్రయాణంలో హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. వివిధ విచారణల్లో భాగంగా డీఎస్పీ దూకుడు ప్రదర్శిస్తున్నారని జగన్ వద్ద వైకాపా నేతలు ప్రస్తావించారు. హెలిప్యాడ్ వద్ద ఆగిన జగన్.. డీఎస్పీని పిలిపించారు. డీఎస్పీ మరో ఇద్దరు సీఐలతో జగన్ వద్దకు వెళ్లారు. ఆయన్ను ఉద్దేశించి జగన్ తీవ్ర స్వరంతో మాట్లాడుతూ... జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డీఎస్పీ మౌనంగా విని, అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిమాండ్ ఖైదీ వర్రా రవీందర్‌రెడ్డిని ఇటీవల రెండు రోజుల కస్టడీలో విచారించారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డికి 41ఏ నోటీసు ఇచ్చి పలుమార్లు విచారించారు. వీరందరినీ డీఎస్పీనే విచారిస్తూ వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ తన బాధ్యతలను నిర్వహిస్తుండగా అందరిముందు బెదిరించడం పోలీసుశాఖలో చర్చనీయాంశమైంది.

# ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలి

**అమరావతి, నేటిధాత్రి :**
ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందడితో తెలుగు రాష్ట్రాలు పల్లెలు శోభాయమానంగా మారాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్య రాశులను లోగిళ్లకు మోసుకువచ్చే సంక్రాంతి వేళ భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రంగవల్లులు..గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి. అలాంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తోంది. ఉపాధికోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక కొంతవరకు పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగ వేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది.. పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

**గుంటూరు, నేటిధాత్రి :**
తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాం తి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగిం చారు. మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఆనందంతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాం.. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన 1674 కోట్ల బకాయిలను కోటం ప్రభుత్వం రాగానే వారి ఖాతాలో జమ చేశాము.. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే వారి ఖాతాల్లో నగదు జమ చెయ్యటం ద్వారా ముందుగానే సంక్రాంతి వచ్చిందని భావన రైతులు వ్యక్తం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అద్భుతంగా పనిచేసినందుకు గర్వపడుతున్నాం అన్నారు మంత్రి మనోహర్.. 6830 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేయటమే కాక 94 శాతం రైతుల ఖాతాల్లో నగదు చెల్లించాం అన్నారు.. గుంటూరు జిల్లాలో గత ప్రభుత్వం కేవలం 4000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం సుమారు 70 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పట్టుదలతో రాబోయే ఐదేళ్లలో రైతాంగం అద్భుతంగా ఉంటారని.. వారికి అండగా నిలబడతామన్నారు.. ఇక, పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు మిత్రులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధితో ముందుకు వెళ్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# ఎక్కడా సమన్వయ లోపం లేదు

**తిరుమల, నేటిధాత్రి :**
తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీటీడీపై రకరకాల పోస్టులు పెడుతున్నారు.. అయితే, సోషల్ మీడియాలో టీటీడీపై తప్పువు వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరం అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు..తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవోలతో కలసి టిటిడి ఛైర్మెన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దర్శన టిక్కెట్లు తిరుపతిలోనే జారి చేస్తామని స్పష్టం చేశారు.. అయితే, మార్పులు చేయాల్సి వస్తే వచ్చే ఏడాదికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు.. తొక్కిసలాట ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.. ఆ ఒక్క ఘటన మినహా మిగిలినవి అన్ని బాగా జరిగాయని తెలిపారు. తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చనేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టిటిడి ఛైర్మెన్ కు, ఈవో శ్రీ శ్యామల రావుకు మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు. వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు , తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20 మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడికి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని సూచించారు. టిటిడిలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టిటిడి ఛైర్మెన్ , ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టిటిడి ఛైర్మెన్ ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్ లైన్ లో మోసాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా టిటిడి విజిలెన్స్ విభాగం గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టిటిడిలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ఎ÷-లాన్ ను అమలు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్‌మెంమెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టిటిడి పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జన రద్దీని ఎలా అదుపు చేయాలి, జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్ , భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టిటిడి ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జన రద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరుగుతోందని, న్యాయ విచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

ఇక, టీటీడీలో సమన్వయం లోపం ఉందంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఈవో శ్యామలరావు కొట్టిపారేశారు. టీటీడీలో సమన్వయ లోపం లేదని స్పష్టం చేసిన ఆయన.. టీటీడీలో చైర్మన్ కీలకం.. పాలకమండలిలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అమలు చేశాం అన్నారు. అయితే, బైరాగిపట్టెడ లో భక్తులను అనుమతించే సమయంలో ప్రోటోకాల్ మేరకు విధానం పాటించలేదన్నారు.. చైర్మన్ కి నాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. ఆరు నెలలుగా ఎన్నో మంచి పనులు చేశాం.. వాటిని పక్కన పెట్టేసి తొక్కిసలాట ఘటన పైనే విమర్శలు చేస్తున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్ కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. విచక్షణ కోటాను , మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

# వేడెక్కుతున్న ఢిల్లీ ఎన్నికల ప్రక్రియ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
దేశ రాజధాని ఢిల్లీలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. కల్కాజీ నియోజకవర్గం నుండి ఆమె పోటీకి దిగుతున్న సంగతి తెలిసిందే. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు కల్కాజీ నియోజకవర్గంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అతిషితో పాటు ఆప్ నేత మనీష్ సిసోడియా కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి కోసం గత ఐదేళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేశానని అన్నారు. కల్కాజీ ప్రజలు తన కుటుంబమని, వారు తనను సోదరిగా, కుమార్తెగా భావిస్తారని అన్నారు. తాను కేవలం ఈ నియోజకవర్గ ప్రతినిధిని మాత్రమే కాదని, వారి జీవితంలో ఓ భాగంగా భావిస్తారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆప్ కట్టుబడి ఉందని అన్నారు. బిజెపి పేదలకు వ్యతిరేకి అని, మురికివాడలకు వ్యతిరేకి అని దుయ్యబట్టారు. అతిషీకి పోటీగా బిజెపి నుండి రమేష్ బిదూరి, కాంగ్రెస్ నుండి మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబాలు బరిలోకి దిగుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈక్రమంలోనే ఢిల్లీఎన్నికల ప్రచారం కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించారు. దీనికి మంచి స్పందన లభించింది. ఒక్క రోజులోనే రూ.19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆతిశీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ క్రౌడ్ ఫండింగ్‌ను ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తనకు రూ.40లక్షలు కావాలని, అంత డబ్బు తన వద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఇందుకోసం ఓ ఆన్‌లైన్ లింక్‌ను విడుదల చేశారు. అందులో ఇప్పటివరకు 443 మంది దాతలు రూ.19.26లక్షలు విరాళంగా అందించారు. 70 శాసనసభ స్థానాలున్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. గత రెండు పర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఉత్సాహంగా ఉంది. అటు ఆప్‌ను అడ్డుకొని అధికారంలోకి రావాలని భాజపా వ్యూహాలు రచిస్తోంది. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాలైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే పోటీ చేస్తుండటం గమనార్హం.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల

**చేర్యాల, నేటిధాత్రి:**



ఈరోజు చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్, పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు పట్టణ యువకులతో రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి చేర్యాల పట్టణంలో మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చేర్యాల పోలీస్ స్టేషన్ ఎదురుగా మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదా రులు తప్పకుండా సీట్ బెడ్ ధరించాలని, వాహనము నడిపేటప్పుడు వాహానానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. చేర్యాల పట్టణం పరిసర ప్రాంతాలలో ఉన్న ఆటోలకు ఈరోజు అభయ యాప్ తో అనుసంధానం చేయడం జరిగింది. మహిళల పిల్లల రక్షణకు మరొక అడుగు ముందుకు వేసిన చేర్యాల పోలీసులు చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ "అభయ యాప్" " మై ఆటో ఇస్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్ ను డ్రైవర్ వెనుక సీట్ కు ఏర్పాటు చేసుకోవాలని,ఆటో లో సురక్షితంగా ప్రయనిస్తున్నామనే నమ్మకం ప్రయాణికులకు కల్పించాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని అన్నారు. ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో అసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో,వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్‌హో వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆటోలో ఎక్కిన మహిళలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది. గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది. ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనం కి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. అభయ యాప్ ఆటో డ్రైవర్లకు కూడా సేఫ్ ఆటోను ఎవరైనా దొంగలించిన సీసీ కెమెరాల ద్వారా గుర్తుపట్టి ఆటో వెనుక ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ఆటో ఎక్కడ ఉంది లొకేషన్ ఎక్కడికి వెళుతున్నది కూడా కనుక్కోవచ్చు ఆటోను త్వరగా పట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. ఏదైనా ఒక ఆటో డ్రైవర్ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే ఆ ఆటో డ్రైవర్ ను వెంబడే గుర్తించవచ్చు అభయ యాప్ 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ డ్రైవర్ కు వర్తిస్తుంది. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# గణపేశ్వర ఆలయంలో భూపాలపల్లి సిఐ, గణపురం ఎస్ఐ దంపతుల పూజలు





**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి సోమవారం సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రాభిషేకం లో సిఐ నరేష్ కుమార్ గౌడ్, ఎస్ ఐ రేఖ అశోక్ మమత దంపతులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సంక్రాంతి భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి క్యూలైన్ లో స్వామివారిని దర్శించుకున్నారుపూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం మహోత్సవం

**గణపురం, నేటిధాత్రి:**



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భోగి పండగను పునస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి లలిత గోవర్ధన్ దంపతుల శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం నిర్వహిఒచారు ఈ కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆలయ అర్చకులు మునునూరు నరేష్ స్వామివారి కళ్యాణాన్ని వేదమంత్రాలతో వైష్ణవ సాంప్రదాయ విధంగా జరుపబడింది అని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బండారి శంకర్ మోటపోతుల రాజన్న గౌడ్ మాదాస్ మొగిలి మాదాసు అర్జున్ బూర రాజగోపాల్ మూల శ్రీనివాస్ గౌడ్ దెయ్యాల భద్రయ్య బటిక స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**



తెలుగువారి సంస్కృతీ సంప్రదాయా లకు ప్రతీక సంక్రాంతి పండుగ అని, ఈ పండుగ అందరి కుటుంబాలల్లో భోగ భాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగృహం హన్మకొండ లోని మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందన్నారు. కాగా, సంక్రాంతి కానుకగా రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతున్నదని తెలిపారు. ఈ మూడు హామీలను ఈనెల 26 నుంచి అమలు చేస్తామని ఇప్పటికే సీఎం ప్రకటించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# అల్లం నారాయణ కు ఘన స్వాగతం పలికిన దేవునూరి శ్రీనివాస్



**వీణవంక, (కరీంనగర్ జిల్లా) నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రానికి మొట్టమొదటిసారిగా వచ్చిన అల్లం నారాయణకు స్వాగతం పలికి శాల్వాతో సత్కరించారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల సాధికారత కోసం అలాగే బడుగు బలహీన వర్గాల హక్కులకై తన కలం రాతలతో ప్రభుత్వాలనే కదిలించి ప్రజలకి ప్రభుత్వానికి వారధులుగా ఉండాలని స్వరాష్ట్రంలో సరైన న్యాయం జరగాలని పరితపించిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ గారు మరియు టి జి యు డబ్ల్యూ జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ అస్నాని మారుతీ సగర గార్లు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా సగర సంఘం ఎన్నికలలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ దేవునూరి శ్రీనివాస్ సగర గారిని, మరియు జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గాన్ని, వీణవంక మండల కేంద్రం లోని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో కలిసి, హార్దిక శుభాకాంక్షలతో అభినందించడము జరిగింది. అదేవిధంగా సగర సంఘం కులభాంధవ్యులను, వారి మిత్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ ఏరుకొండ ప్రసాద్ సగర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టాపూర్ గ్రామంలో వెయ్యి గొంతులు లక్ష డప్పులు సనహాక సదస్సు



**మల్లాపూర్, నేటిధాత్రి:**
ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్లో వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలోని మాదిగ కుల సంఘ సభ్యులను కలిసి ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి కుల సభ్యులు ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకొని హైదరాబాదు రావాలని తెలిపారు ఈ సందర్భంగా కమిటీని వేయడం జరిగింది. 30 ఏళ్లుగా జరుగుతున్నటువంటి సామాజిక న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచినటువంటి బిసి ఓసి మరియు ఎస్టి మేధావులకు కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర రమేష్, కోరుట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోర్తాడ్ రాజశేఖర్, అంబేద్కర్ సంఘాల మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్ మరియు కోరుట్ల మండల మాదిగ కుల సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్ మరియు చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయన్న, ధోనిపాల నరేష్, తొర్తి హనుమంతు, కడకుంట్ల రాజం, తొర్తి హరీష్ సింగారపు అభిషేక్ మరియు మాదిగ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం క్రికెట్ టీంకు టీ షర్ట్స్ బహూకరణ

♦ బిఆర్ ఎస్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్




**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలానికి చెందిన గాజర్ల చింటూ గౌడ్ వారి తండ్రి కీ.శే గాజర్ల రఘుపతి గౌడ్ వారి జ్ఞాపకార్థం గణపురం క్రికెట్ ఆటగాళ్ళకు టీ-షర్ట్ లను బహుకరించిన తనయుడు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ అనంతరం గణపురం క్రికెట్ టీం తరుపున వారికీ కృతజ్ఞతలు తెలియడం జరిగింది ఈ కార్యక్రమం లో క్రికెట్ టీం సభ్యులు నిమ్మ సురేందర్, తాళ్లపల్లి సాయి వర్ధన్, వాజిత్, .ముజ్జు,సోను, రోహన్, బబ్లు,తాళ్లపల్లి శివ, అఖిల్, వొంకుడోతూ గణేష్, కార్తీక్, రాపర్తి సాయిరాం, రాజు, హాఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రత...ప్రతి ఒక్కరి బాధ్యత

♦ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీను,

♦ చేర్యాల .కొమురవెల్లి.ఎస్సైలు. నీరేష్ .రాజు గౌడ్



**చేర్యాల, నేటిధాత్రి:**
జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని కొమురవెల్లి మండల కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పిస్తూ వాహనాదారులతో కలిసి పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను, ఎస్సైలు నిరేష్.రాజు గౌడ్. పాల్గొన్నారు సీఐ ఎల్ శ్రీను మాట్లాడుతూ..రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉండాలన్నారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూరిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అన్నారు

# జగత్ విఖ్యాత అవార్డు అందుకున్న హర్షిని



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భక్త రామదాసు ఆడిటోరియంలో ఖమ్మం లో జరిగిన సంక్రాంతి జాతీయ ఉత్సవాలలో స్వరమాధురి.కల్చరల్ అకాడమీ.ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించారు భూపాలపల్లి పట్టణానికి చెందిన దుప్పటి శోభన్ బాబు. నవ్య కుమార్తె దుప్పటి హర్షిని. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయిలో జగత్ విఖ్యాత అవార్డు అందుకుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు కళాకారులు దుప్పటి హర్షిని అభినందించారు ఈ కార్యక్రమం నిర్వహించిన ఇసనపల్లి నగేష్ వేల్పుల వెంకటేష్ కి. అభినందనలు తెలియజేశారు. నృత్య గురువైన.నానీ మాస్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు..

# చేర్యాలలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం



**చేర్యాల, నేటిదాత్రి:**
చేర్యాల పట్టణంలో పురాతన దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గత నెల రోజులు గా అత్యంత భక్తి శ్రద్ధలతో గోదా శ్రీ వ్రతం అశేష మహిళా భగవత్ బంధువులతో కొనసాగింది సోమవారం రోజున గోదాదేవి రంగనాథ కళ్యాణం తో. వైభవంగా ముగిసింది.. కళ్యాణ కర్తలు గా రాంప్రకాష్ కనకరెడ్డి దంపతులు వ్యవహరించగా వైదిక కార్యక్రమాలు శేష చార్యులు రాజు స్వామీ లు వేద మంత్రోచ్చారణ లతో సాయి హరీష్ వినయ్ కళ్యాణ తంతు అద్భుతంగా నిర్వహించడమే కాకుండా హైదరాబాద్ కు చెందిన లహరి డ్యాన్స్ అకాడమీ గురువు డాక్టర్ ఝాన్సీరం శిష్యులు అనుముల శ్రీనిధి గ్రూప్ చేత కళ్యాణ వైభోగం కూచిపూడి నృత్యం తో ప్రత్యేక ఆకర్షణ గా చేర్యాల ప్రాంతానికే ప్రథమంగా ఈ డ్యాన్స్ దేవుడి సన్నిధిలో నిర్వహించి అందరి ప్రశంసలు పొందారు. సంస్కృతం లో ఉన్న పా సూ రాలను తెలుగు లో అద్భుతంగా రాజు స్వామీ తెలిపారు. కళ్యాణ కార్యక్రమం లో సుమారు 500 మంది పాల్గొన్నారు అనంతరం మహాన్న దాన ప్రసాద వితరణ చేశారు

# కాసింపల్లి యూత్ మెగా క్రికెట్ టోర్నమెంట్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కాసింపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జంగెడు పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ బండారి సంపూర్ణ రవి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్రధాన చేయడం జరిగింది, అనంతరం మేకల సంపత్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించా లని మనస్ఫూర్తిగా కోరుతూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి గా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పోలవేని అశోక్ యాదవ్ పర్యవేక్షణలో క్రీడలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతిగా సంఘం శ్రీను టీం ద్వితీయ బహుమతి కోడూరు మహేందర్ టీం గెలుపు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేణి మహేందర్ యాదవ్ , ఉపాధ్యక్షులు సామల హరీష్ ,మామిడి కుమార్ పొనుగోటి రమేష్ క్రీడాకారులు కేక్కర్ల రాజు గౌడ్ ,సతీష్, క్రిష్ణ, అనిల్, చల్లూరి మహేష్, జాడి రాజు,రమేష్, రవితేజ , భిక్షపతి, సాయి, అనిల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను దిగ్విజయంగా విజయవంతం చేయడం జరిగిందని యూత్ నాయకులు తెలిపారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**వీణవంక,( కరీంనగర్ జిల్లా), నేటిదాత్రి:**
వీణవంక మండల పరిధిలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గంగిపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుమారుడి స్నేహితులు అందరూ కలిసి ఆ కుటుంబానికి క్వింటల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరి రమేష్, రాధారపు తిరుపతి , తాళ్లపల్లి శ్రీనివాస్, పొన్నం రవీందర్, గాజుల రవీందర్, నీల కుమార్ తదితరులు అందజేశారు.

# జోరు కోడి పందాల ఆటపై పోలీసుల మెరుపు దాడి

**జైపూర్, నేటిధాత్రి:**



కోడిపందాలు ఆడుతున్న స్థావరం పై పోలీసులు మెరుపు దాడి చేసి 12 మందిని పట్టుకున్నారు.జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా కొంతమంది వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై తన సిబ్బందితో కలిసి కోడిపందాలు ఆడుతున్న స్థావరంపై దాడి చేయగా 12 మంది వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి రూ.43220 రెండు కార్లు,మూడు బైకులు రెండు కోడి కత్తులతో పాటు 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై శ్రీధర్ తెలిపారు.మండల పరిధిలో పేకాట,కానీ కోళ్ల పందెం ఆడుతున్నట్లయితే పోలీసులకు సమాచారం అందజేయాలని ప్రజలకు తెలియజేశారు.

# "ఇండేన్" లో సంక్రాంతి సంబరాలు

♦ఇండేన్" ఇస్తుంది సురక్షితమైన వంట..సంక్రాంతి ఇస్తుంది బహుమతుల పంట.
♦తెలంగాణలో "పి.వి. మదన్ మోహన్" సూచించిన క్యాప్షన్ ఎంపిక.
♦కస్టమర్లకు "లక్కీ డ్రా" ద్వారా "వెండి కాయిన్స్" బహుమతి.






**"నేటిధాత్రి", హుజూరాబాద్**

ప్రభుత్వరంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తమ ఇండేన్ కస్టమర్లను ప్రోత్సహించడం కోసం తలపెట్టిన 25 గ్రాముల సిల్వర్ కాయిన్ డ్రా కార్యక్రమాన్ని ఐఓసియల్ కేంద్ర కార్యాలయంలో ఐఓసియల్ టాప్సో (తెలంగాణా ఆంధ్ర)జియం యోగా రాణి సురేశ్ డీలర్ల సమక్షంలో ఈ ఉదయం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తమ అధీకృత ఇండేన్ డీలర్ల ద్వారా కొనుగోలు చేసిన కస్టమర్లను ప్రోత్సహించేందుకు 25గ్రాముల వెండి నాణెం అందించే సంకల్పంతో దీపావళి,క్రిస్మస్,సంక్రాంతి సందర్భంగా బంపర్ డ్రా నిర్వహించి ఎంపికైన వారికి వెండి నాణెం అందించే కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చినట్లు తెలిపారు.సోమవారంనాడు సనత్ నగర్ ఇండియన్ ఆయిల్ భవన్ లో సంక్రాంతి సంధర్భంగా చివరి డ్రా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయిల్ కంపనీలు తాము ఆమోదించిన వెండర్ల ద్వార గ్యాస్ డీలర్లకు ఉపకరణాలు అందిస్తున్నామని వివరించారు..నాణ్యత కాలపరిమితి ఎక్కువగా వుండే అవకాశాలు వుంటయాని కాబట్టి కంపనీ ఆమోదించిన స్టౌ,రబ్బరు ట్యూబ్, ఇతర ఉపకరణాలు వాడాలని కోరారు తెలంగాణ వ్యాప్తంగా రెండువందల ఇండేన్ డీలర్ల జూమ్ పద్దతిన డ్రా నిర్వహించి ఎంపికైన వారికి 25గ్రాముల వెండి నాణెలను సంక్రాంతి కానుకగా అందించినట్లు ఆమె తెలిపారు. ఐఓసియల్ సికింద్రాబాద్ డివిజనల్ హెడ్ సీతేష్ కిషన్ మాట్లాడుతూ "ఇండేన్ ఇస్తుంది సురక్షితమైన వంట" ఈ సంక్రాంతి ఇస్తుంది బహుమతుల పంట" అనే నినాదంపై నిర్వహించిన సంక్రాంతి బంపర్ డ్రాకు మంచి స్పందన వచ్చిందని చాలామంది ఐఓసియల్ గుర్తించిన వంటగ్యాస్ ఉపకరణాలు కొనేందుకు ఆసక్తిని చూపారని తెలిపారు. ఎల్లప్పుడూ హెటిఈ హై థర్మల్ ఎఫిషియన్సీ స్టౌ,సురక్ష రబ్బరు ట్యూబులు వాడాలని కోరారు. ఐఓసియల్ సికింద్రాబాద్ డివిజన్ సికింద్రాబాద్ ముఖ్య అధికారి సుబ్బారావు మాట్లాడుతూ బేసిక్ సేఫ్టీ చెక్స్ (ప్రాథమిక భద్రతా ) కార్యక్రమాలను గ్యాస్ డీలర్లు తమ డెలివరీ బాయ్స్ ద్వారా నిర్వహించి అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి క్రుషిచేయడం పట్ల అభినందనలు తెలిపారు.ఇంకా చాలామంది మన్డేటరీ ద్యూ కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు ట్యూబ్ వాడుతున్న వారి సంఖ్య ఎక్కువగా వుందని వాటిని మార్చాలని కోరారు. లిహుజూరాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీలో జరిగిన డ్రా కార్యక్రమంలో కరీంనగర్ సేల్స్ ఏరియా మేనేజర మిట్ట మహేష్ పాల్గొన్నారు... జూమ్ ద్వారా నిర్వహించిన ఈ డ్రా ద్వారా ఈ ఏరియాలో ఇరవై ఐదు మంది కస్టమర్లను ఎంపిక చేశామని మహేశ్ తెలిపారు. అదేవిధంగా ఏజన్సీ అధినేత పి.వి.మదన్ మోహన్ సూచించిన "ఇండేన్ ఇస్తుంది సురక్షితమైన వంట" "సంక్రాంతి ఇస్తుంది బహుమతుల పంట" క్యాప్షన్ తెలంగాణ వ్యాప్తంగా ఎంపికవాడం పట్ల అభినందనలు తెలిపారు. వంటింటి ప్రమాదాలు జరుగకుండా ప్రతి కస్టమర్ గ్యాస్ బాల్ కలిగి వుండాలని దాని ధర అత్యల్పంగా వుంటుందని ఆయన సూచించారు.. ప్రభుత్వం ద్వారా వెసులుబాట్లు పొందేందుకు వీలుగా ఈకేవైసి విధిగా చేసుకోవడానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు కీర్తి, దిలీప్ నాయక్, శాంతి స్వరూప్, నబిలా రహమ్మాన్ ,అంకూర్ ,సీనియర్ డీలర్లు పి.వి.మదన్ మోహన్,సుభాష్ రావు,ఉప్పల్ రమేశ్,అయిలారెడ్డి,వామన్ రావు, దేవేందర్ రెడ్డి,రాజ్ మోహన్ ,రాం రెడ్డి,రాధక్రిష్ణ,వెంగళరావు,కోహెడ రవీందర్,సత్యనారాయణ, వీరన్న, శ్రీచరణ్ ,వెంకటేశ్వర రావు, ప్రవీణ్,భాస్కర్ పాల్గొన్నారు.

## కుంటుపడిన ముదిగుంట గ్రామపంచాయతీ వ్యవస్థ

**జైపూర్, నేటిధాత్రి:**





మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామ పంచాయితీ లో పారిశుద్ధ్య వ్యవస్థ నిర్వహణలో నిర్లక్ష్యం తాండవిస్తోంది.డంపింగ్ యార్డ్ ని నిరుపయోగంగా మార్చి చెత్తను తీసుకువెళ్లి వాగులో చెరువులో పార వేయడం జరుగుతుంది.ప్రతిరోజు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి ఆ చెత్తను వర్గీకరించి తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా డంపింగ్ యార్డ్ లో నిల్వచేసి సేంద్రియ ఎరువుగా మార్చి పల్లె ప్రగతి ఉద్యానవనానికి ఉపయోగించాల్సిందిపోయి వారంలో నచ్చిన రోజున చెత్తను సేకరిస్తూ తీసుకువెళ్లి నచ్చిన చోట పారవేస్తున్న వ్యవస్థ ముదిగుంట గ్రామపంచాయతీలో చోటు చేసుకుంది.గ్రామంలోని ప్రజలు మాట్లాడుతూ చెత్త సేకరణలో నిర్లక్ష్యం వల్ల వ్యాధులు వ్యాపిస్తున్నాయని,మంచినీటి వనరులు కలుషితం అవుతున్నాయని,గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని,చెత్త సేకరణలో నిర్లక్ష్యానికి నివారించడానికి గ్రామపంచాయతీ వ్యవస్థ నిర్దిష్ట సమయంలో చెత్త సేకరణ నిర్వహించాలనీ,గ్రామ పర్యావరణం పై ప్రతికూల ప్రభావం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వృద్ధుల,పిల్లల ఆరోగ్యం పై అనేక రకాల వ్యాధుల ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి నిరుపయోగంగా వదిలేయడానికి డంపింగ్ యార్డ్ ను కట్టించారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రతిరోజు చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డు లో ప్రణాళిక బద్ధంగా ప్రోసెసింగ్ చేయాలని,అధికారులు నిర్లక్ష్య ధోరణిని వదిలేసి గ్రామాలను కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## జుక్కల్ నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మద్నూర్ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్

**కామారెడ్డి జిల్లా/మద్నూర్, నేటిధాత్రి:**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం చెరుకులోని తియ్యదనం పాలలోని తెల్లదనం.. గాలిపటంలోని రంగుల అందం.. మీ జీవితాలలో ఆనందం నింపాలని కోరుకుంటూ జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు మరియు మిత్రులకు, శ్రేయో భిలాషులకు పెద్ద ఎక్లరా గ్రామ ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికీ మీకు మీ కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన మద్నూర్ మండల సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్ తెలిపారు. వారు ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ.భోగి భోగ భాగ్యాలతో సంక్రాంతి సిరి సంపదలతో కనుమ కనువిందుగా జరుపుకోవాలని ప్రజలందరూ శుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తునట్లు మద్నూర్ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్ తెలియజేశారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం



**నేటిధాత్రి, కథలాపూర్**

కథలాపూర్ మండల కేంద్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేడు శ్రీ భూనీల గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు గోదారంగ నాయకుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటాచార్యులు అమ్మవారి వైభవాన్ని గురించి చాలా క్లుప్తంగా వివరించారు గోదాదేవి ఎవరో కాదు వైకుంఠం నుంచి దిగివచ్చిన ఆ లక్ష్మీదేవి అని ఈ సందర్భంగా తెలిపారు ధనుర్మాస ఉత్సవం ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకోవాలని ఈ ధనుర్మాస వ్రతం మానవాళికి ఎంతో శ్రేయస్కారమని తెలిపారు కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణతో మారు మోగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసిన చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్



**కొడిమ్యాల, (నేటిధాత్రి):**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని క్రికెట్ క్రీడాకారులకు చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్ 12 వేల రూపాయల విలువ గల టీషర్ట్స్ స్పాన్సర్ చేసి,తన చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ క్రీడాకారులు భద్రాచలంలోని యురేనియం సెంట్రల్ ఎంప్లాయిస్ క్రికెట్ టీం టోర్నమెంట్ లో ఆరు టీ-20మ్యాచులు ఆడనున్నారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక ధృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు.యువత క్రీడల్లో నైపుణ్యం సాధించడం వల్ల,ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.క్రీడల్లో కొడిమ్యాల మండలం నుంచి ప్రతి క్రీడల్లో రాణించాలని,కొడిమ్యాల మండలం పేరు తెలంగాణ రాష్ట్రంలో మారుమోగాలని అన్నారు.గతంలో కూడా చాలాసార్లు క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నాడు.ఈ కార్యక్రమంలో రాపర్తి లక్ష్మణ్, సామ సురేందర్ రెడ్డి,పిడి డేవిడ్ సన్,నాగార్జున,శేఖర్,నితిన్ రెడ్డి,చిరంజీవి,సురేష్,నిఖిల్, క్రికెట్ క్రీడాకారులు, పాల్గొన్నారు.

## ఎస్టిపిపి ని వరించిన ప్రతిష్టాత్మక రక్షణ పురస్కారం

**జైపూర్, నేటిధాత్రి:**




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సిసి ఎల్) 2 600 మెగావాట్ల జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) 2025 సంవత్సరానికి గాను"సేఫ్టీ ఎక్సలెన్స్-పవర్ థర్మల్ సెక్టర్" విభాగంలో 1వ గ్రీన్ ఎన్విరో సేఫ్టీ అవార్డు-గోల్డ్ అవార్డ్ ను అందుకుంది. అలాగే ఎస్ సిసిఎల్ కొత్తగూడెం రెన్యూవబుల్ ఎనర్జీ సెక్టార్ విభాగంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టు కి"బెస్ట్ సేఫ్టీ ఇన్నోవేషన్స్ టెక్నాలజీ-రిన్యూవబుల్ ఎనర్జీ సెక్టార్" విభాగంలో 1వ గ్రీన్ ఎన్విరో సేఫ్టీ అవార్డు-గోల్డ్ అవార్డ్ ను గెలుచుకుంది.ఈ పురస్కారాలను 2025 జనవరి 11న న్యూఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి వివేక్ శ్రీ వాస్తవ, ఐపీఎస్,ఫైర్ సర్వీస్,సివిల్ డిఫెన్స్ గార్డ్స్ డైరెక్టర్ జనరల్ (గృహ మంత్రిత్వ శాఖ)చేతుల మీదుగా దరవత్ పంతులా,డిప్యూటీ జనరల్ మేనేజర్ఎస్టిపిపి మరియు అవినాష్ దుబే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆఫీస్ ఆఫ్ న్యూఢిల్లీ,పులి సురేష్,ఎస్ఈ(సేఫ్టీ),ఎస్టిపిపి ఈ పురస్కారాలను స్వీకరించారు.ఈ విజయాలను ఎస్ సిసి ఎల్ సీఎండీ బలరాం మరియు డైరెక్టర్ ,డైరెక్టర్(ఆపరేషన్స్) సత్యనారాయణరావు ప్రశంసించారు.జి ఎస్ జానకిరామ్ జీఎం సోలార్ ఎనర్జీ మరియు ఎన్ వి రాజశేఖర్ ఈడి మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ సౌర విద్యుత్ బృందం చేసిన వినూత్న ఆలోచనలు,సురక్షిత పనితీరును కొనియాడారు. అలాగే ఈ అవార్డులు ఎస్సిసిఎల్ పవర్ విభాగంలో జీరో యాక్సిడెంట్స్ కి మరియు సురక్షిత ప్రణాళికలు,ఆధునిక సాంకేతికత వినియోగం,పరిసరాల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపుగా దక్కాయని,సింగరేణి సంస్థ సురక్షిత,నూతన ఆవిష్కరణలతో శక్తి ఉత్పత్తి రంగంలో ముందంజలో కొనసాగుతుందని ఈ పురస్కారాలు చాటిచెప్పాయనీ తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ జగదీశ్వర్



**నల్లబెల్లి, నేటిధాత్రి:** మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ జన్ను ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్ మృతుని స్వగృహానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మృతిని కుటుంబ సభ్యులను ఆత్మీయ బహుజన పలకరింపు చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన ప్రతి ప్రాణి మరణించక తప్పదని ప్రతి కుటుంబంలో ఈ విషాద సంఘటనలు ఉంటాయని అలాంటి సందర్భంలో కుటుంబ సభ్యులను ఓదార్చే క్రమంలో కడుపు చల్ల పేరుతో మద్యాన్ని, మాంసాన్ని ఇవ్వడం వల్ల ఆర్థిక నష్టం తో పాటు అనారోగ్య నష్టం కూడా వాటిల్లుతుందని వాటికి బదులు పండ్లు, పండ్ల రసాలు, డ్రై ఫ్రూట్స్ లాంటి శాస్త్రీయ ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రతి ఒక్కరు అమలు చేసే దిశగా కడుపు చల్ల కార్యక్రమం నిర్వహించాలని అన్నారు కార్యక్రమంలో గాదె ఇసాక్ స్వేరో లెక్చరర్, సోషల్ థింకర్స్ ఫోరం బాధ్యుడు రఘుపతి, కోర్ర రమేష్, వినయ్ స్వేరో, మాజీ ఎంపిటిసి జన్ను జయరాజు, పరికి రత్నం, కొండి అశోక్, రఘువరన్, తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో భూక్య హరిలాల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గణపురం మండలం బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావు ముఖ్య అతిథి విచ్చేసిన వారి వెంట ఎర్రబెల్లి భాస్కరరావు పొనగంటి శ్రీధర్ రావు వడ్డం రాజశేఖర్ డాకూరి కృష్ణారెడ్డి మామిడిపల్లి రాజయ్య ఇనుగాల మొగిలి చందు బుర్రి నరేష్ గొర్రె రవి మహిళ విభాగం నుండి బొల్లం అరుణ సీనియర్ నాయకులు చింతరెడ్డి పాపిరెడ్డి ఈ కార్యక్రమం కార్యక్రమంలో నగరంపల్లి మహిళ విభాగం ముగ్గుల పోటీలో 30 మంది పాల్గొనడం జరిగింది ఇందులో మొదటి బహుమతి మదటి రమ్య బల్లు మన్మిత రెండవ బహుమతి భూక్యా సిరి భానోత్ రచన లకు బహుమతులు ఇవ్వడం జరిగింది


## చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

**కాప్రా నేటిధాత్రి:**



మల్లాపూర్ జిహెచ్ఎంసి గ్రౌండ్లో భోగి పండుగను పురస్కరించుకునీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాసులతో కలిసి గాలిపటాలు ఎగరవేశారు. అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, పతంగు లను ఎగిరే వేసేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి దేవాలయం లో గోదాదేవి కల్యాణం



**వనపర్తి, నేటిధాత్రి:**వనపర్తి పట్టణంలో బ్రాహ్మణవాడలో పాండురంగ స్వామి దేవాలయంలో గోదాదేవి అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి శ్రీమతి సింగిరెడ్డి వాసంతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలస రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీదర్ పాల్గొన్నారని ఆలయ కమిటీ ముఖ్య సలహాదారు 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ విలేకరులకు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు .ఆలయ కమిటీ అధ్యక్షులు పూరి పాండు ఉపాధ్యక్షులు పాపిశెట్టి శ్రీనివాసులు కొంపల బాలచద్రుడు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ మున్సిపల్ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ నేతలు డానియల్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న దానంఏర్పాటు చేశామని బండారు కృష్ణ తెలిపారు

## ఆరుద్ర నక్షత్రంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు



**కొత్తకోట, నేటిధాత్రి:**

వనపర్తి కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని సోమవారం కోట్ల రామలింగేశ్వరునికి మహా రుద్రాభిషేకం 10వేల బిల్వ పుష్పార్చన కార్యక్రమం మహా మండల శివ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన సంక్రాంతి భోగి పండగ భాగంగా సోమవారం ఆరుద్ర నక్షత్రంలో శివ స్వాముల శివనామ స్మరణతో కోట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో పరమేశ్వరుడికి పంచామృతాలతో మహా రుద్రాభిషేకం బిల్వ పుష్పార్చన కార్యక్రమంలో భక్తి పరవశంతో పునీతులయ్యారు. అభిషేక బిల్వార్చన అనంతరం స్వామివారికి దీప ధూప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహా మండల శివస్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# ఆలయంలోకి దళితులు ప్రవేశించకుండా గేటుకు తాళం

- ఆలస్యంగా వెలుగులోకి
- కుల వివక్ష చూపిన ఆలయ పూజారి..
- పూజారి పై కేసు నమోదు చేయాలని కుల సంఘాల నాయకులు..
- ఇప్పటికీ ఆ గ్రామంలో అదే తంతు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం, కులతత్వం వంటి సమస్యలు ఇప్పటికీ సర్వసాధారణం. కులతత్వం యొక్క లోతుగా పాతుకుపోయిన సంప్రదాయాలే దీనికి కారణం. పెద్దలే కాదు, పిల్లలు కూడా ఇలాంటి వివక్షకు గురవుతున్నారు. సమాజంలో, పాఠశాలల్లో లేదా ఆట స్థలంలో అయినా, కుల వివక్ష కారణంగా చాలా మంది పిల్లలు అవమానాలను ఎదుర్కొంటున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో, షెడ్యూల్ కులాల పిల్లలను విడివిడిగా కూర్చుని తినమని చెప్పిన సందర్భాలు ఉన్నాయిబీ షెడ్యూల్డ్ కులాల బాలికలు పాఠశాల మరుగుదొడ్లను శుభ్రం చేయాలని కోరారుబీ మరియు ఉపాధ్యాయులు మైనారిటీ కమ్యూనిటీకి చెందిన పిల్లలను తరగతిలో వెనుకవైపు కూర్చోమని కోరారు. కానీ ఉన్నత పదవిలో వున్నా%శొ% కులం పేరుతో, అవమానాలకు గురయ్యారా? మీ కులం వారికి ఇల్లు అద్దెకివ్వం అనే సమాధానం ఎప్పుడైనా విన్నారా?ఒక్కసారైనా హోటల్‌లో టీ తాగి, మీ గ్లాసు మీరే కడుక్కున్నారా? రంగును బట్టి జాతి వివక్షను ఎదుర్కొన్నారా? మతం పేరుతో దాడులకు గురయ్యారా?' అంటే- జిల్లా వ్యాప్తంగా అవుననే సమాధానం వినిపిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం మంది అణచివేతకు, వివక్షకు గురవుతున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడినా వందల యేళ్ల నుంచి



దళితులు, బహుజనులు అంటరాని మంటల్లో కాలుతూ, ఊరి పొలిమేరల్లోనే జీవనం సాగిస్తున్నారు. సమతా మమతలు అంతుచిక్కని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ దళితులు హింసించబడుతూనే వున్నారు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః' అన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింప బడతారో, అక్కడ దేవతలు నివసిస్తారని అర్థం. కానీ నేడు స్త్రీలు అనేక రకాల వివక్షలకు గురవుతున్నారు. ఇది పూర్తిగా అంతం అయితేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. మార్చి 1వ తేదీ 'జీరో డిస్క్రిమినేషన్ డే'. వివక్షకు వ్యతిరేకంగా నిలబడే రోజు. ఆధునిక కాలంలోనూ కుల, మత, జాతి, లింగ, ప్రాంత, వివక్షలు కొనసాగుతున్నాయి. ఇటీవల రాష్ట్రంలో కుల, మత, ప్రాంత వివక్ష తీవ్రత ఎక్కువైంది. రెండు గ్లాసుల విధానం, దళితులకి ఆలయ ప్రవేశం వంటి వివక్ష నేటికీ కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది వాస్తవం. వివరాల్లోకి వెళితే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి 19 కిలోమీటర్ల దూరంలోవున్నా యన్మన్ గండ్ల గ్రామంలో దళితులు ఆలయానికి వెళ్లాలంటే.. వారికి కేటాయించిన సమయంలో మాత్రమే ఆలయానికి వెళ్లాలని. మిగతా సమయంలో వారు ఆలయానికి వెళ్ళకూడదని ఇప్పటికీ ఆ గ్రామంలో నిబంధనలను వర్తిస్తున్నాయి. దళిత జాతికి యువకుడు తన కూతురి పుట్టినరోజు సందర్భంగా పూజ చేయిద్దామని ఆలయానికి వెళ్ళాడు అప్పటికే తాళం వేసి వెళ్లిపోయిన పూజారికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా నేను ఉంట్టేనే ఆలయంలోకి ప్రవేశం ఉంటుందని లేదంటే గేటు తాళం ఎవరికి ఇవ్వకూడదని పొంతన లేని సమాధానం ఇచ్చాడు. అతని మనోభావాలను దెబ్బ తినేలా మాట్లాడిన పూజారి గుడి తాళాలు ఇవ్వకపోవడంతో ఆ యువకుడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆలయంలోకి వెళ్లి పూజ చేయించాడు. ఈవిషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం కనిపిస్తాయి. దళితులు, గిరిజనుల పట్ల వారి ఆచార వ్యవహారాలు, కట్టుబొట్టు, తిండి, చదువు, ఉద్యోగాల్లో వివక్ష అనేక రూపాల్లో వ్యక్తమౌతూనే వుంది. అలాగే.. ఈ రోజుకీ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినా.. మానవ విలువలను కోల్పోతున్న పరిస్థితిని నేడు చూస్తున్నాం. 'కులం పునాదుల మీద ఒక జాతిని గానీ, నీతిని గానీ నిర్మించలేం' అంటారు అంబేద్కర్. మనదేశంలో వేళ్లూనుకుని వున్న కులం సమాజాభివృద్ధికి ఆటంకంగా మారింది. ప్రపంచంలోనే అత్యధిక మానవ వనరులు ఉన్న మన దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉండటానికి ప్రధాన కారణం- ఆర్థిక అసమానతలు, దేశంలో 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలపై ఆధిపత్య కులాల అణచివేత. మనదేశంలో ఒక శాతం సంపన్నులు జాతీయ ఆదాయంలో 22 శాతం కలిగి ఉండగా, 50 శాతంపైగా వున్న పేదలు 13 శాతం మాత్రమే కలిగి ఉన్నారని వరల్డ్ ఇన్ఈక్వాలిటీ నివేదిక అంచనా వేసింది.కులం కుల వివక్ష గురించి చట్టం ఏం చెబుతోంది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం, చట్టం ముందు ఏ వ్యక్తికి సమానత్వాన్ని లేదా భారత భూభాగంలోని చట్టాల సమాన రక్షణను రాష్ట్రం తిరస్కరించదు. ఆర్టికల్ 15 ఏ మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం లేదా వాటిలో దేనినైనా ఏ పౌరుడిని అయినా వివక్ష చూపకుండా రాష్ట్రాన్ని నిషేధిస్తుంది. ఆర్టికల్ 17 అంటరానితనం నిర్మూలించబడిందని మరియు దానిని ఏ రూపంలోనైనా ఆచరించడం నిషేధించబడిందని పేర్కొంది. 'అంటరానితనం' ప్రబోధం మరియు ఆచరించడం మరియు దానితో సంబంధం ఉన్న ఏదైనా అంశం కోసం శిక్షను అందించడానికి అమలులోకి వచ్చిన మొదటి భారతీయ చట్టం 'పౌర హక్కుల పరిరక్షణ చట్టం, 1955'. 1989లో, భారత ప్రభుత్వం 'షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అట్రాసిటీల నిరోధక) చట్టం'ని అమలులోకి తెచ్చింది, ఇది షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలపై నాన్-షెడ్యూల్ కులాలు మరియు నాన్-షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలపై విధించే వివిధ రకాల హింస మరియు వివక్షలను గుర్తించింది. షెడ్యూల్డ్ తెగలు శిక్షార్హమైన నేరాలు. ఈ చట్టం కింద నేరాలను విచారించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడానికి కూడా ఇది అందిస్తుంది. సమాజంలో అనాదిగా రకరకాల వివక్షలు కొనసాగుతున్నాయి. ఆలయానికి తాళం వేసి వెళ్లిన పూజారిపై చెట్టరీత్యా చర్య తీసుకోవాలని జిల్లాలోని కుల సంఘాలు మొండి పడుతున్నాయి. లేకపోతే మండలంలోని దళితులు జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు.

# అధికారం వచ్చిందని భ్రమలో ఉండవద్దు




- కాంగ్రెస్ ప్రభుత్వం అందర్నీ కలుపుకొని పనిచేయాలి
- రైతులను ఆదుకోండి
- కౌశిక్ రెడ్డి పై కేసు చేయడం సరికాదు
- నిబంధనల ప్రకారం భూములు కొనుగోలు చేశారు

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్లో బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో అరెస్టుల పర్వం అనేది కరెక్ట్ కాదని అన్నారు. కక్షపూరితమైనటువంటి చర్యలు సరికాదని అన్నారు. అధికారులను అడ్డం పెట్టుకొని కేవలం టిఆర్ఎస్ నాయకులను మాత్రమే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. పది సంవత్సరాల కిందటనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములను కొనుక్కోవడం జరిగిందని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన కోడి అంతయ్య మరియు బండి దేవదాసును హైదరాబాద్ లో ఉన్న సమయంలో అక్కడికి వెళ్లి మరి అరెస్టులు చేయడం అనేటువంటిది సరికాదని అన్నారు. సమాచారం ఇస్తే వెళ్లే వచ్చి కలిసే వారని అన్నారు. వీళ్ళను కరుడు కట్టిన తీవ్రవాదులు లాగా పోలీసులు భావించి లొకేషన్ తెలుసుకొని హైదరాబాద్ వెళ్లి మరి అరెస్టులు చేయడం అనేటువంటిది సరికాదని సమాచారం ఇస్తే వీళ్లే వచ్చి కలిసే వాళ్ళని చక్రపాణి అన్నారు. ఈ కక్షపూరితమైనటువంటి చర్యలు సరికాదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని వీరి పైన కేసు బుక్ చేయడం అనేటువంటిది ప్రభుత్వానికి సరికాదని అన్నారు. టిఆర్ఎస్ టికెట్ ఇస్తేనే ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరడం కరెక్ట్ కాదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించడం తప్పు కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కేసు పెట్టడం సరికాదని అన్నారు. ఇలాంటి కక్షపూరిత చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మాట్లాడుతూ నిన్నటి రోజున కరీంనగర్ లో జరిగినటువంటి సమావేశానికి అధికారిక నిబంధనల ప్రకారం నాకు ఆహ్వానం ఉంది కానీ నాకు సమాచారం ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం పరిపాలిస్తున్న తీరు చాలా బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అందరికీ సమాన గౌరవం ఇచ్చామని అన్నారు. అధికార పార్టీ నేతలకు మాత్రమే నిధులు ఇస్తున్నారని అన్నారు. డైవర్షన్ పలైటిక్స్ మానుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో అన్ని పార్టీ లను కలుపుకపోయేదని అన్నారు. రాబోవు నాలుగేళ్లలో కాలయాపన చేయకుండా ప్రజల కోసం పని చేయలని అన్నారు.అధికారులను అడ్డు పెట్టుకుని ప్రజలను ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని అన్నారు.ఏడాది గడుస్తున్న ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. జూటా మాటలతో కాలం ఎల్లదీస్తున్నారు. రాజ్యాంగం గురించి చెప్తూనే టిపిసిసి అధ్యక్షుడు బి.ఆర్.ఎస్ నుండి వలసలు ఉన్నాయని మాట్లాడడం సరికాదని అన్నారు.రాజకీయ నాయకులు ఏ విధంగా ఉండాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులు ఏంటని ప్రశ్నించారు. అధికారం వచ్చిందని భ్రమలో ఉండవద్దని అన్నారు.ఇప్పటికైనా మీ వైఖరి మార్చుకోవాలని అన్నారు. వ్యవసాయానికి నీళ్ళు ఎట్లా ఇవ్వాలి, ఎరువులు ఎలా ఇవ్వాలో ఆలోచన చేయండని అన్నారు. నా సొంత ఊర్లోనే ఎరువులను లారి లో వచ్చి అమ్ముతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయానికి అన్ని పంటలకు సాగు ననీరు ఇచ్చామని అన్నారు.కేసీఆర్ పాలనలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాఫ్స్కాబ్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,గూడూరి ప్రవీణ్,సెస్ డైరెక్టర్ ధర్మా%శీ% లక్ష్మీనారాయణ, సత్తార్, గుండ్లపల్లి పూర్ణచందర్,మ్యాన రవి, వెంగళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:**

మండలంలోని వర్ష కొండ గ్రామంలో పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం లో శ్రీ గోద రంగనాథ స్వామి గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో అత్యధిక భక్తులు హాజరై శ్రీ రంగనాథ గోదాదేవి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అర్చకులు దయత్రి లక్ష్మి నరసింహ స్వామి చార్యులు, మరియు మధుర అన్వేచార్యులు, మరియు రామాచార్యులు, లక్ష్మణ చార్యులు, మరియు మాజీ సర్పంచ్ దొంతుల



శ్యామల తుకారాం. మరియు ఇబ్రహీంపట్నం ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు పోనుకంటి వెంకట్, ఉప సర్పంచ్ మంగిలిపల్లి లక్ష్మణ్, మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# కారేపల్లి సిపిఐ పార్టీ మాజీ వార్డు మెంబర్ పందుల మంగతాయి అకాల మరణం

- మంగతాయి పార్థివదేహాన్ని పార్టీ జేండా కప్పి నీవాలులు అర్పించిన నాయకులు.



**కారేపల్లి, నేటిధాత్రి:**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కేంద్రంలోని కారేపల్లి %జూ×%.పార్టీ మాజీ వార్డు మెంబర్ పందుల మంగతాయి శనివారం రాత్రి మరణించారు.విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ సింగరేణి మండల అధ్యక్షుడు బోళ్ళ రామస్వామి పార్టీ నాయకులకు తెలియపరచగ సిపిఐ పార్టీ మండల నాయకులు వేల్పుల ధనరాజ్ చేరుకూరి నర్సయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పందుల మంగతాయి పార్థివదేహాన్నికి సిపిఐ పార్టీ జెండాకప్పి జోహార్లు తెలుపు ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మంగతాయి సిపిఐ పార్టీ నుండి గతంలోనే వార్డు మెంబర్ గా పనిచేస్తు పార్టీకోసం కట్టుబడి ఉంటు తన తుది శ్వాస వరకు పార్టీ లోనే కోనసాగడంతో పాటు పార్టీకి ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆమె అకాల మరణం చెందడం పార్టీకి ఎంతో తీరనిలోటు అని సిపిఐ పార్టీ సింగరేణి మండల అధ్యక్షుడు బోళ్ళరామస్వామి మండల నాయకులు వేల్పుల ధనరాజ్ చేరుకూరి నర్సయ్య తెలిపారు మంగతాయి కుటుంబానికి పార్టీ తరపున తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతు ఆమె కుమారుడు పందుల అశోక్ వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పోలగాని శ్రీనివాస్ నాగవెళ్ళి సుధాకర్ మండల నాయకులు తుర్క మల్లేష్ హక్కుల రామకృష్ణ చింతల హన్మంతు బోళ్ళ కోమరయ్య ముదిరాజ్ సోసైటి ప్రెసిడెంట్ తుర్క సాంబయ్య ఆటోయునియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్ మండల మహిళా సంఘం నాయకురాలు సావిత్రి తుర్క రవి పాల వేంకటేశ్వర్లు ఎండి రియాజ్ ముదిరాజ్ సంఘం కుల పెద్ద తుర్క రాంబాబు టిడిపి మండల నాయకులు పెద్దమ్మ సత్యం గంగరబోయిన విక్కీ పందుల సాంబయ్య పందుల క్రిష్ణ గంగరబోయిన కోటయ్య గంగరబోయిన మురళి పెరిన వెంకన్న సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వం తీసుకుంటున్న భవన నిర్మాణ పెయింటింగ్ వర్కర్స్




- కార్మిక సమస్యల పరిష్కార వేదిక సిఐటియు.
- సిఐటియు లో చేరిన పెయింటింగ్ వర్కర్స్.

**కారేపల్లి, నేటిధాత్రి:**

కార్మికుల పరిష్కార వేదిక సిఐటియు అని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి బాగం రామ నర్సయ్య భవన్ లో కేలోత్ రవి అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటింగ్ వర్కర్స్ సిఐటియులో చేరారు వారికి సంఘం సభ్యత్వాలు ఇచ్చి సిఐటియు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి కార్మికులకు బీమా సౌకర్యంను సాధించుకోగలిగామన్నారు. సిఐటియు మార్గదర్శకంలో కార్మికులు తమ హక్కుల కోసం చేసే పోరాటాలతో పాటు పని ప్రదేశంలో జరిగే సమస్యల పరిష్కారంకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. భవన నిర్మాణ రంగంలో 56 విభాగాలకు చెందిన కార్మికులు ఉన్నారని వారందరినీ ఐక్యం చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను లబ్ధి చేకూరాలని సిఐటియు ఆకాంక్ష అని అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని కార్మికుల హక్కుల కాలరాయటానికి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. సిఐటియులో చేరిన ప్రతి కార్మికుని కి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దోనోజు లక్ష్మణాచారి మేడికొండ నాగేశ్వరరావు మండల అధ్యక్ష కార్యదర్శులు కే లోతు రవి శనగ రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర నాయకులు ముక్కా సీతారాములు ఎస్ శివ తదితరులు పాల్గొన్నారు. పెయింటర్ మండల కమిటీ ఎన్నికల్లో పెయింటర్స్ యూనియన్ (సీఐటీయు) మండల అధ్యక్షులుగా ఎస్ శివ కార్యదర్శిగా ఎస్కే పాషా ఉపాధ్యక్షులుగా బీ సుమన్ సహాయ కార్యదర్శిగా సుదర్శన్ కోశాధికారిగా ఈ ప్రవీణ్ కుమార్ కమిటీ సభ్యులుగా పీ అనంత రాములు వై వీరేందర్ దేగల రాంబాబు వడ్లకొండ సాంబశివరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్లు బిల్డింగ్ వర్కర్లు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయండి

- రికార్డుల్లో చనిపోయినట్టుగా తప్పుడు ధృవీకరణ
- ఎన్ని కార్యాలయాలు చుట్టు తిరిగిన ఫలితం లేదు



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**

సిరిసిల్ల పట్టణం 17వ వార్డుకు చెందిన భీమనాతిని లక్ష్మీనారాయణ అనే నేత కార్మికుడుకు 2014లో చేనేత ఫించన్ మంజూరైంది. 2024 జులై వరకు ప్రతినెల రూ. 2016/- తన ఖాతాలో జమ అయ్యేవి. తరువాత ఏమయిందో ఏమో తెలియదు కానీ కొంత కాలంగా ఫించన్ రావడం ఆగిపోయింది. లక్ష్మీనారాయణ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా ఆయన రికార్డుల్లో తాను చనిపోయినట్లు రికార్డు అయ్యిందని, అందుకే ఫించన్ రావడం లేదని సంబంధిత అధికారులు చెప్పారు. మళ్లీ దరఖాస్తు చేస్తే పింఛన్ వచ్చేటట్లు చేస్తామని వారు సూచించారు. వెంటనే దరఖాస్తు చేసుకున్న లక్ష్మీనారాయణకు ఇంతవరకు ఫించన్ మాత్రం రావడం లేదు. తనకు కిరాయి కట్టడం చాలా కష్టంగా ఉందని అన్నారు. అంతేకాకుండా గత ఆరు నెలలుగా మున్సిపల్, డీఆర్డీఓ, కలెక్టర్ ఇలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఎలాంటి ఫలితం రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు ఫించన్ వచ్చేలా చూసి తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని లక్ష్మీనారాయణ వేడుకుం టున్నాడు.

# వడాల గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**బెల్లంపల్లి, నేటిధాత్రి:**

బెల్లంపల్లి నియోజకవర్గం భీమినీ మాజీ ఎంపీపీ శ్రీమతి,పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు అమ్మా యిలు చాలా ఉత్సాహంగా పాల్గొని, ముగ్గులు వేయడం జరిగినది. ముఖ్య అతిథిగా భీమిని ఎస్ఐ విజయ్ కుమార్ న్యాయ నిర్ణేతలుగా భీమిని పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ లో మహేశ్వరి, దీపిక బొలిశెట్టి సౌందర్య మౌనిక పాల్గొని విజేతలను సెలెక్ట్ చేశారు.మొదటి బహుమతి సెల్వట్ కార్ ప్రమీల, రెండవ బహుమతి పెరుగు నిరోష, మూడవ బహుమతి వేల్పుల మౌనిక, కే.నేహ లకు పోటీలలో పాల్గొన్న వారందరికీ కూడా కన్సోలేషన్ బహుమతులను భీమిని మాజీ ఎంపీపీ శ్రీమతి, పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్, ఎస్ఐ విజయ్ కుమార్, పోతురాజుల రాజయ్య, శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో



దోరిశెట్టి బానేష్, కోంద్ర సాయి, గంగారాం, మహబూబ్, పెంటు, మల్లయ్య, రడం శ్రీనివాస్, పెరుగు సంతోష్, నవీన్, బెస్త సంతోష్, కైర్, నందకిషోర్, శ్రీనివాస్, షరీఫ్, సోమయ్య, రాజయ్య, శంకర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గ ప్రజలకు భోగి కనుమ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కారేపల్లి, నేటిధాత్రి:**

వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.సింగరేణి వైరా జూలూరుపాడు కోనిజేర్ల ఏన్కూర్ మండలాల ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా వైరా నియోజకవర్గ ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవా లని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని కార్మికులు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.



Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999